**Content for Competitive Exams 2026**

**TG TET, TG POLYCET**
**TG Ed. CET, TG LAWCET**
**TG ICET**

TELANGANA RISING
CURE - PURE - RARE

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

మే 2026
Vol. VIII, Issue 26




## SPECIAL LIVES










టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

*టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్లీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...*

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

TSAT.TV
MAY 2026
Vol. VIII, Issue 26
http:softnet.telangana.gov.in



# ఇ-మ్యాగజైన్



"నేటి డిజిటల్ ప్రపంచంలో, సమాచార ప్రసారం ఆధునిక సమాజానికి అత్యవసరం. కనెక్టివిటీ ద్వారా సమాజాలను శక్తివంతం చేస్తుంది. డిజిటల్ సమ్మిళితాన్ని, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ప్రపంచాభివృద్ధికి మద్దతు ఇవ్వడంతో పాటు కమ్యూనికేషన్‌ను బలపరుస్తుంది. టెలిమెడిసిన్ ద్వారా ఆరోగ్య సంరక్షణను, ఇ-లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యారంగంలో నాణ్యమైన బోధనను అందిస్తుంది. అంతేకాదు, వాణిజ్యంలో డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు ఆర్థిక వ్యవస్థల స్థితిగతులనే మార్చివేసింది. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రపంచం లాక్‌డౌన్‌లో ఉన్నప్పుడు, సమాజాలు పనిచేసేలా చేసింది కమ్యూనికేషన్ టెక్నాలజీయే. రిమోట్ వర్క్, వర్చువల్ తరగతి గదులు, వీడియో సంప్రదింపులు, దశాబ్దాలుగా నిర్మించిన పటిష్టమైన టెలికాం మౌలిక సదుపాయాలు లేకుండా ఇవేవీ సాధ్యమయ్యేవి కావు గదా! ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం మే 17న, ప్రపంచ టెలికమ్యూనికేషన్ మరియు సమాచార సమాజ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 2026 యొక్క ఇతివృత్తం "డిజిటల్ జీవనరేఖలు: అనుసంధానిత ప్రపంచంలో స్థితిస్థాపకతను బలోపేతం చేయడం". సంక్షోభాల సమయంలో అంతరాలను పూడ్చడం నుండి, సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాలను నిర్మించడం వరకు ఉన్న సవాళ్లను పర్యవేక్షించడం దీని లక్ష్యం. ఇది సమాచార ప్రక్రియలో అడ్డంకులను తొలగించడానికి మనిషి చేసిన కృషికి ప్రతీకగా నిలవాలి.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- టీజీ టెట్ పరీక్ష: టి-సాట్ శిక్షణా తరగతులు
- పాలీసెట్: ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- తెలంగాణ ఎడ్‌సెట్-2026: శిక్షణా పాఠాలు
- ఐసెట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: గైడెన్స్ క్లాసులు
- టీజీ పీజీ ఎల్‌సెట్ పరీక్ష కోసం టి-సాట్ శిక్షణ
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ ఎగ్జామ్స్: డిజిటల్ కంటెంట్
- ఆరోగ్యమిత్ర: సోషల్ మీడియా హెల్త్ టిప్స్
- మనోమిత్ర: యువతలో పెరుగుతున్న ఓటమి భయం?
- రైతుమిత్ర: చెఱకు పంట - సస్యరక్షణ చర్యలు
- వచ్చే వారం టి-సాట్ ప్రసారాల సమాచారం


## టీజీ టెట్ పరీక్ష: టి-సాట్ శిక్షణా తరగతులు




తెలంగాణాలో ఏటా రెండుసార్లు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షను ఈమారు రెండవ విడతగా జూన్ 15 నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న టెట్ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు అందజేసిన సర్టిఫికేట్ లు 7 సంవత్సరాల వరకు చెల్లుబాటు అవుతుంది. ఇది తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హతగా పరిగణిస్తారన్న సంగతి తెలిసిందే. పరీక్షలలో అభ్యర్థులు వంద శాతం విజయం సాధించేలా టి-సాట్ అవగాహన తరగతులను రూపొందించింది. నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన ఈ వారం అవగాహన కార్యక్రమాలలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, శిశు వికాసాభివృద్ధి అండ్ తెలుగు పాఠ్యాంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అభ్యర్థులు వారికి వీలైన సమయంలో వీక్షించేందుకు వీలుగా టి-సాట్ యూట్యూబ్, యాప్ లలో నిక్షిప్తం చేయడం జరిగింది.

### LAWCET

రాష్ట్రంలోని న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ లాసెట్, టీజీ పీజీ ఎల్‌సెట్ (TG PGLCET)-2026 పరీక్ష...

Continued on page 06

### POLYCET

రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలు అందిస్తున్న ఇంజనీరింగ్ అండ్ నాన్ ఇంజనీరింగ్ కోర్సులలో చదవాలనుకునే...

Continued on page 03

### GENREAL STUDIES

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు నోటిఫికేషన్లు ప్రారంభమయిన నాటినుంచే చదవడం మొదలుపెడతారనే సంగతి అంద...

Continued on Page 06

### AROGYA MITHRA

ఒకప్పుడు ఆరోగ్య సమస్య వస్తే డాక్టరును సంప్రదించేవారని, కాని నేటి కాలంలో సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారని సీనియర్...

Continued on page 10

### RAITHUMITHRA

తెలంగాణలో ప్రస్తుతం నలభైవేల ఎకరాలలో చెఱకు సాగు వేస్తున్నారని నిజామాబాద్ రుద్రూర్ కు చెందిన ఎంటమాలజీ సైంటి...

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## TG TET

| |
|---|
| TG TET 2026 - PAPER - I \| EVS - Environmental Studies Scope & Objectives \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Secretes in Chemistry \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy - Socio Emotional Development \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| తెలుగు - ఛందస్సు (పార్ట్ - 2) \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Tenses \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Properties Of Matters And States \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy - Personality \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| తెలుగు - భాషా, మాతృభాష బోధనా లక్ష్యాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Types Of Sentences & Question Tags \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Metals And Non - Metals \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Learning - Concept - Nature \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| తెలుగు : భాష - వివిధ భావనలు, స్వభావం, భాషా నైపుణ్యాలు తరగతిగది అన్వయం |
| TG TET 2026 - PAPER - I \| English - Vocabulary \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Chemical Bond \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Characters And Factors Of Learning |
| TG TET 2026 - PAPER - I \| తెలుగు : ప్రణాళిక రచన - పాఠ్యగ్రంథాలు బోధనా పద్ధతులు \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Prepositions & Articles \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Periodic Table \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Learning Theories \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| తెలుగు : నిరంతర సమగ్ర మూల్యాంకనం \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Degree of Comparison \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Physical and Chemical Change \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Learning Theories (Pavlov, Skinner) |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : అక్షర విభాగం \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Direct And Indirect Speech \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Chemistry : Metallurgy \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Personality Theories \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : వ్యాకరణ పరిభాష \| T-SAT |

“కారడవిలో ఒంటరిగా నడుస్తున్నప్పుడు మీకు కావలసింది బ్రతకాలనే ఆశ, మార్గనిర్దేశకం, సృజనాత్మకత” - తోబా బీటా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# చరిత్రలో ఈ రోజు మే 11

- వాజ్‌పేయి (బిజెపి) ప్రభుత్వం పోఖ్రాన్‌లో 3 అణు పరీక్షలు నిర్వహించింది, ఈ తేదీని జాతీయ వైజ్ఞానిక దినోత్సవంగా జరుపుతున్నారు – 1998
- జాతీయ సాంకేతిక దినోత్సవం – 1998
- రవీంద్ర భారతి (ఆడిటోరియం) ప్రముఖ సమావేశ మందిరం హైదరాబాద్‌లో ప్రారంభమైంది – 1961
- అసఫ్ అలీ జన్మదినం (స్విట్జర్లాండ్‌లోని భారత మాజీ రాయబారి) – 1888
- భారత తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి పుట్టినరోజు – 1895
- అంతర్జాతీయ వలస పక్షుల దినోత్సవం (మేలో రెండవ శనివారం)
- మాతృత్వ దినోత్సవం (మే రెండవ ఆదివారం)

## పాలీసెట్: ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు



రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలు అందిస్తున్న ఇంజనీరింగ్ అండ్ నాన్ ఇంజనీరింగ్ కోర్సులలో చదవాలనుకునే విద్యార్థులనుద్దేశించి జరుగుతున్న పాలీటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "పాలీసెట్-2026" ఈనెల 13వ తేదీన జరుగుతున్న సంగతి తెలిసిందే. పాలీసెట్ పరీక్షలో వచ్చే సబ్జెక్టులు, అడిగే ప్రశ్నలను ఆధారంగా చేసుకొని నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన తరగతులను టి-సాట్ రూపొందించింది. నోటిఫికేషన్ విడుదలయిన నాటినుంచే అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేయడం జరిగింది. నలభైరెండు రోజులు రోజు రెండు సబ్జెక్టుల చొప్పున ఎనభై నాలుగు కార్యక్రమాలను ప్రసారం చేసింది. ఈ వారం ఫిజిక్స్ లో హీట్ అండ్ ఎలక్ట్రిక్ కరెంట్, కెమిస్ట్రీలో ఏసిడ్స్-బేసెస్ అండ్ సాల్ట్స్, ఐకానిక్ బాండ్ పాఠాలను నిపుణులు బోధించారు.

## POLYCET

- POLYCET | Physics - Heat (Part-1) | T-SAT
- POLYCET | Chemistry - Types of Chemical Reactions | T-SAT
- POLYCET | Physics - Heat (Part-2) | T-SAT
- POLYCET | Chemistry - Acids Bases & Salts | T-SAT
- POLYCET | Physics - Electric Current| T-SAT
- POLYCET | Chemistry - Ionic Bond | T-SAT

"నిజం ఎప్పుడూ చెప్పబడినది, తెలిసినది కాదు. మాట్లాడటం, వ్రాయడం లేకపోతే, నిజమన్నదే ఉండదు" - సుసాన్ సోంటాగ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## తెలంగాణ ఎడ్‌సెట్-2026: శిక్షణా పాఠాలు

తెలంగాణ ఉన్నత విద్యా మండలి తరపున కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ నిర్వహిస్తున్న తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ అయిన ఎడ్‌సెట్-2026 ప్రవేశ పరీక్ష ఈ నెల 12వ తేదీన జరుగుతుంది. నోటిఫికేషన్ విడుదలయిన నాటి నుంచే టి-సాట్ అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని సిలబస్ ప్రకారం అవగాహన పాఠాలను రూపొందించి ప్రసారం చేసింది. 98 రోజులు సుమారు 400 పాఠాలు అర్ధ గంట చొప్పున మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, టీచింగ్ ఆప్టిట్యూడ్, జనరల్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ అండ్ ఎడ్యుకేషనల్ ఇస్యూస్, కంప్యూటర్ అవేర్నెస్ సబ్జెక్టులపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ వారం జనరల్ ఇంగ్లీష్ అండ్ కెమిస్ట్రీ సబ్జెక్టులను నిపుణులు సమగ్రంగా వివరించారు.





| Ed.CET |
|---|
| TG Ed.CET \| Chemistry - నైట్రోజన్ మరియు దాని సమ్మేళనాలు (పార్ట్-1) \| T-SAT |
| TG Ed.CET \| General knowledge : Lakes & Ramsar Sites \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology : Computers - ICT (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Public Policy – ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాలు (పార్ట్ -1) \| T-SAT |
| TG Ed.CET \| Social Exclusion - మతతత్వం \| T-SAT |
| TG Ed.CET \| General English – Clauses \| T-SAT |
| TG Ed.CET \| Chemistry - నైట్రోజన్ మరియు దాని సమ్మేళనాలు (పార్ట్-2) \| T-SAT |
| TG Ed.CET \| General knowledge : Awards Honours \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology : Computers - ICT (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Public Policy – ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాలు (పార్ట్ -2) \| T-SAT |
| TG Ed.CET \| Social Exclusion - ప్రాంతీయవాదం \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు మే 12

- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం
- రామన్ లాల్ వసంతలాల్ దేశాయ్ (గుజరాతీ రచయిత) జయంతి – 1892
- లేడీ విత్ ద లాంప్ గా పేరు గాంచిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జననం – 1820
- ప్రముఖ నాదస్వర విద్వాంసుడు షేక్ చిన మౌలానా జననం – 1924
- భారతీయ శాస్త్రవేత్త బి. విజయలక్ష్మి మరణం – 1985

"అజ్ఞానమే చీకటి ప్రదేశాలలోని భయానికి కారణం" - రోషాని చోక్షి

## ఐసెట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: గైడెన్స్ క్లాసులు




తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ నిర్వహిస్తున్న మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రవేశ పరీక్ష ఐసెట్ ఈ నెల 13, 14 తేదీలలో జరగనుంది. కంప్యూటర్ బేస్డ్ టెస్టు(సీబీటీ) విధానంలో జరిగే పరీక్షలను ఉద్దేశించి టి-సాట్ ప్రత్యేక అవగాహన పాఠాలను ప్రసారం చేసింది. ఎనభై రోజుల పాటు సుమారు 320 కార్యక్రమాలను ప్రసారం చేసింది. ఈ వారం కమ్యూనికేషన్ ఎబిలిటీ లో భాగంగా డైరెక్ట్ అండ్ ఇండైరెక్ట్ స్పీచ్, సినానిమ్స్ అండ్ ఆంటోనిమ్స్, మేథమెటికల్ ఎబిలిటీ సబ్జెక్టులో ప్రోగ్రెసన్, స్క్వేర్ రూట్స్ అండ్ క్యూబ్ రూట్స్ పాఠాలను పరీక్షల సరళిలో నిపుణులు బోధించారు.

| ICET |
|---|
| ICET \| Communication Ability (Section-C) : General English : Tenses - Feature Tense \|T-SAT |
| ICET \| Mathematical Ability (Section-A) \| Pure Maths : L.C.M - H.C.F (Part-4) \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C) : General English : Direct And Indirect Speech (P-1) \|T-SAT |
| ICET \| Mathematical Ability (Section-A) \| Pure Maths : Progression (Part-1) \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C) : General English : Direct And Indirect Speech (P-2) \|T-SAT |
| ICET \| Mathematical Ability (Section-A) \| Pure Maths : Progression (Part-2) \| T-SAT |
| ICET \| Communication Ability (Section-C) : General English : Synonyms & Antonyms \| T-SAT |
| ICET \| Mathematical Ability (Section-A) \| Pure Maths :Squre Roots And Cube Roots \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు మే 13

- భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ జననం – 1905
- ప్రముఖ భారతీయ రచయిత ఆర్.కే. నారాయణ్ మరణం – 2001
- జైపూర్‌లో సీరియల్ బాంబు పేలుళ్లతో 64 మంది మృతి చెందగా, 150 మంది గాయపడ్డారు – 2008
- మలేరియా వ్యాధి కారకాన్ని కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ జననం – 1857
- మొట్టమొదటి వాణిజ్య ఎఫ్. ఎం. రేడియో WDRC మొదలైన రోజు – 1939
- ప్రముఖ హిందూ ఆధ్యాత్మికవేత్త శ్రీ శ్రీ రవి శంకర్ పుట్టినరోజు – 1956
- ఎంఐఎం నాయకుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పుట్టినరోజు – 1969
- భారత నృత్య కళాకారిణి బాలసరస్వతి జననం – 1918
- భారత రెండవ రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ అధికారం చేపట్టాడు - 1962

"మనం కోరుకున్నది తెలుసుకుంటాం లేదా మనకు తెలియనిది తెలుసనే అభిప్రాయంతో బహిర్గతమవుతాం" - ప్లేటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## టీజీ పీజీ ఎల్‌సెట్ పరీక్ష కోసం టి-సాట్ శిక్షణ





రాష్ట్రంలోని న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ లాసెట్, టీజీ పీజీ ఎల్‌సెట్ (TG PGLCET)-2026 పరీక్ష కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ lawcet.tgche.ac.in ను సంప్రదించి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ముందుగానే అన్ని వివరాలు సరిచూసుకోవాలి, అలాగే పరీక్ష రోజున హాల్ టికెట్ తో పాటు ఓటర్ ఐడీ లేదా, ఆధార్ కార్డును తీసుకువెళ్ళాల్సి ఉంటుంది. లాసెట్ పరీక్షలో అభ్యర్థులకు విజయం లభించేలా టి-సాట్ నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణా తరగతులను రూపొందించి ప్రసారం చేసింది. ఇచ్చిన సిలబస్ ప్రకారం జనరల్ నాలెడ్జ్ అండ్ మెంటల్ ఎబిలిటీ, కరంట్ అఫైర్స్ అండ్ ఆప్టిట్యూడ్ ఫర్ ద స్టడీ ఆఫ్ లా సబ్జెక్టులపై నిపుణులు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ వారం కరంట్ అఫైర్స్ అండ్ లీగల్ ఆప్టిట్యూడ్ కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

## LAWCET

| |
|---|
| TG LAWCET \| Current Affairs (Part-B): General Knowledge - Summits & Venues \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Intellectual Property Rights (IPR) \| T-SAT |
| TG LAWCET \| Current Affairs (Part-B): General Knowledge - Tribes Of India \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Alternative Dispute Resolution (ADR) \| T-SAT |
| TG LAWCET \| Current Affairs (Part-B): General Knowledge - International Boundaries Of India \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Important Case Laws \| T-SAT |

## "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ ఎగ్జామ్స్" డిజిటల్ కంటెంట్




పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు నోటిఫికేషన్లు ప్రారంభమయిన నాటినుంచే చదవడం మొదలుపెడతారనే సంగతి అందరికీ తెలిసిందే. కాని, ఎలా చదవాలి, పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి, ఏఏ పుస్తకాలు చదవాలి, ఏ టెలివిజన్ ప్రసారాలను చూడాలి మొదలైన ఎన్నెన్నో సందేహాలు వారిలో ఉత్పన్నమవుతూ ఉంటాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహిస్తున్న అన్ని పోటీ పరీక్షలకు సరిపోయేలా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" శీర్షికన డిజిటల్ కంటెంట్ అందిస్తోంది టి-సాట్. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమైన ఈ వారం డిజిటల్ కంటెంట్ లో గవర్నెన్స్ లో భాగంగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జనరల్ సైన్స్ లో భాగంగా ఫిజికల్ సైన్స్ పాఠాలు, సామాజికవెలి, ఇంకా క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Governance (Public Administration) - రాజ్యాంగతా పరిపాలన (పార్ట్-2) \| GS for all CE \| T-SAT |
| General Science - Physics - Sound (ధ్వని) (Part-1) \| General Studies for All Competitive Exams |
| General Knowledge - Lakes & Ramsar Sites \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic-Percentages (Part-2) \| General Studies for All Competitive Exams |
| General Science - Physics - Sound (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"ఖచ్చితంగా అనిశ్చితి అన్నదే లేదు" - రాబర్ట్ బర్న్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET


Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Governance (Public Administration) - అర్థం, ప్రాధాన్యత \| GS for all CE \| T-SAT |
| General Knowledge -Awards Honours \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Governance (Public Administration) - పరిపాలన - సుపరిపాలన \| General Studies for all Competitive Exams |
| General Science - Physics - Heat (Part-1) \| General Studies for All Competitive Exams |
| General Knowledge - Summits & Venues \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Governance (Public Administration) - Civil Services \| General Studies for all Competitive Exams |
| General Science - Physics - Heat (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Profit & Loss (Part-3) \| General Studies for All CE \| T-SAT |
| Public Policy - ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| General Science for all CE \| T-SAT |
| General Science - Physics - Light (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-1) \| General Studies for All Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Simple Interest (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| General Science - Physics - Light (Part-3) \| General Studies for All Competitive Exams |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-2) \| General Studies for All Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Compound Interest (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - ఉనికి మరియు క్షేత్రియ అమరిక (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |

## కరంట్ అఫైర్స్: ఏప్రిల్ 2026 నెల ముఖ్యమైన తేదీలు

ప్రపంచంలో ఏం జరిగింది, ఏం జరగబోతోంది తెలుసుకోవాలంటే టి-సాట్ ప్రసారం చేస్తున్న కరంట్ అఫైర్స్ కార్యక్రమాన్ని వీక్షించక తప్పదు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు, వర్తమాన వ్యవహారాలను తెలుసుకోగోరే ఔత్సాహిక అభ్యర్థులకు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ, ముఖ్యమైన తేదీలు, రచయితలు, కొంగ్రొత్త ఆవిష్కరణలు మొదలైనవి కరంట్ అఫైర్స్ శీర్షికన టి-సాట్ తెలియజేస్తూ జ్ఞానాన్ని కలుగజేస్తోంది. గత వారం ఏప్రిల్ నెలలో ముఖ్యమైన తేదీలు, వాటి విశేషాలను తెలియజేసే కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. ఇందులో ప్రధానంగా ఏప్రిల్ 1న జరిగిన ఒడిసా ఫౌండేషన్ డే, ఏప్రిల్ 1 నుంచి 7 వరకు జరుపుకున్న అంధత్వ నివారణ వారోత్సవాలు, ఏప్రిల్ 2న ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని గురించి వివరించారు. అలాగే ఏప్రిల్ 4 నుండి ఏప్రిల్ 26 వరకు ఉన్న వివిధ తేదీల విశిష్టతలు గురించి సమగ్రంగా తెలియజేయడం జరిగింది.




“నేను జ్ఞానం కోసం కొంతమంది యువతను విడిచిపెట్టాను, కాని నా లాభం నష్టం కంటే విలువైనది" - మాయ ఏంజెలో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్స్

## ఉద్యోగాలు :

- స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ లో అసిస్టెంట్ మేనేజర్(ఫీల్డ్ ఆపరేషన్) పోస్టులు
- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో గెస్ట్ ఫ్యాకల్టీ (సైకాలజీ) పోస్టులు
- హైదరాబాద్ సనత్ నగర్ మెడికల్ కాలేజీలో ఫ్యాకల్టీ, సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- ముంబై-కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ లో ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ తదితర పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆర్.బి.ఐ అధికారి పోస్టులు
- నేషనల్ థర్మల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎన్విరాన్మెంట్ మేనేజ్ మెంట్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- గోరఖ్ పూర్ - ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు
- నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ట్రేడ్ అప్రెంటిస్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్, టెక్నీషియన్ అప్రెంటిస్ పోస్టులు
- గోరఖ్ పూర్ - ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో నాన్-అకడమిక్ జూనియర్ రెసిడెంట్(మెడికల్) పోస్టులు
- ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో టీచింగ్ పోస్టులు
- డి.ఆర్.డి.ఒ – టర్మినల్ బాలిస్టిక్స్ రిసెర్చ్ ల్యాబొరేటరీలో అండర్ గ్రాడ్యుయేట్(ఇంజినీరింగ్), పోస్ట్ గ్రాడ్యుయేట్(సైన్స్) పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్(సీడాక్)లో ప్రాజెక్ట్ మేనేజర్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు
- ధన్ బాద్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చీఫ్ మెడికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ పోస్టులు
- డి.ఆర్.డి.ఓ – టర్మినల్ బాలిస్టిక్స్ రిసెర్చ్ ల్యాబొరేటరీలో అండర్ గ్రాడ్యుయేట్(ఇంజినీరింగ్), పోస్ట్ గ్రాడ్యుయేట్(సైన్స్) పోస్టులు
- నేషనల్ థర్మల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో ఇంజినీర్ (కాంట్రాక్ట్స్ అండ్ మెటీరియల్స్) పోస్టులు
- హైదరాబాద్ - హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- రూప్ నగర్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జూనియర్ రిసెర్చ్ ఫెలో పోస్టులు
- మినీరత్న కంపెనీ బామర్ లారీ & కంపెనీ లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ ఆఫీసర్ తదితర పోస్టులు
- హెచ్.పి.సి.ఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ లో డిప్లొమా ఇంజినీర్స్, సీఏ ప్రొఫెషనల్స్, ప్లాంట్ హెడ్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ట్రేడ్ ఫైనాన్స్ ఆఫీసర్ పోస్టులు
- నేషనల్ హైవేస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- ఇండియన్ ఆర్మీ టెక్నికల్ ఎంట్రీ స్కీమ్(టీఈఎస్-56)లో వివిధ పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
- న్యూఢిల్లీ - ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్ పోస్టులు
- నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ లో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- ఏఏఐ కార్గో లాజిస్టిక్స్ & అల్లైడ్ సర్వీసెస్ కంపెనీ లిమిటెడ్ లో సెక్యూరిటీ స్క్రీనర్, అసిస్టెంట్ పోస్టులు

## ప్రవేశాలు:

- కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఉపాధ్యాయ కొలువులకు అర్హత సాధించేందుకు నిర్వహించే పరీక్ష) ప్రవేశాలు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ అండ్ టెక్నాలజీలో ఎంటెక్(మెషిన్ లెర్నింగ్ అండ్ కంప్యూటింగ్) ప్రవేశాలు
- తెలంగాణ - మహాత్మా జ్యోతిబా పూలేలో గురుకులాల్లో యూజీ ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు మే 14

- ♦ అల్లాడి కృష్ణ స్వామి (న్యాయవాది) పుట్టినరోజు – 1883
- ♦ ఎయిర్ ఇండియా అట్లాంటిక్ దాటి న్యూయార్క్ చేరుకుంది – 1960
- ♦ మానవ హక్కుల నేత, రచయిత బుర్రా రాములు మరణం – 2011
- ♦ డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు – 2004
- ♦ పరాగ్వే జాతీయదినోత్సవం – 1811
- ♦ ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జూకర్‌బర్గ్ పుట్టినరోజు - 1984


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు మే 15

- అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం
- గోదావరి కి ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టిన ఆర్థర్ కాటన్ జననం – 1803
- భారత మత సంస్కర్త, దేవేంద్రనాథ్ టాగూర్ జననం – 1817
- భైరోన్ సింగ్ షేఖావత్ మరణం (మాజీ ఉపరాష్ట్రపతి మరియు రాజస్థాన్ మాజీ సిఎం) – 2010
- ప్రముఖ సినీ నటి మాధురి దీక్షిత్ పుట్టినరోజు – 1967
- స్త్రీవాద రచయిత్రి, హేతువాది మరియు స్త్రీ స్వేచ్ఛ పత్రిక సంపాదకురాలు మల్లాది సుబ్బమ్మ మరణం – 2014
- భారత స్వాతంత్ర్యోద్యమకారుడు సుఖ్‌దేవ్ జననం - 1907

### ఆరోగ్యమిత్ర: సోషల్ మీడియా హెల్త్ టిప్స్

ఒకప్పుడు ఆరోగ్య సమస్య వస్తే డాక్టరును సంప్రదించేవారని, కాని నేటి కాలంలో సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారని సీనియర్ ఫిజీషియన్ డా. సోమనాథ్ గుప్త అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో సోషల్ మీడియా హెల్త్ టిప్స్ ఆరోగ్యానికా? ఆందోళనకా? అనే అంశంపై వివరణ ఇస్తూ ఆరోగ్య సమస్యల నిర్మూలన కోసం సోషల్ మీడియా పై ఆధారపడి వ్యాధిని నిర్ధారించుకుని, చికిత్స తీసుకోవడం ద్వారా అనేక ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే ఆరోగ్యం విషయంలో సోషల్ మీడియా ఇచ్చే సమాచారాన్ని అవగాహన చేసుకోవాలి గాని, అది ఇచ్చిన సమాచారం మేరకు ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని కోరారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇచ్చిన సమాచారంలో శాస్త్రీయ ప్రామాణికత లేదా ఆధారాలను విశ్లేషించుకోవాలని, ఏదైనా సరే డాక్టరుని సంప్రదించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.



## చరిత్రలో ఈ రోజు మే 16

- సిక్కిం భారతదేశంలో భాగమైంది – 1975
- జపాన్‌కు చెందిన 63 ఏళ్ల తామే వతనాబే ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన వృద్ధ మహిళ – 2002
- భారతదేశంలో మొట్టమొదటి సారిగా భారత-బ్రిటన్ల మధ్య టెలెక్స్ సర్వీసు ప్రారంభమైంది – 1960
- భారత 11వ ప్రధానమంత్రి గా అటల్ బిహారీ వాజపేయి నియమితుడైనాడు – 1996
- మైక్రోఫోను సృష్టికర్త డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్ జననం – 1831
- జాతీయ అంతరించిపోతున్న జాతుల దినోత్సవం – మే నెల మూడవ శుక్రవారం

"మనిషి నిజాయితీ అతని స్వాధీనంలో నిర్ణయించబడదు. నిజం చేయడం ద్వారా తన సత్యశీలత నిరూపితమవుతుంది" - గొట్టోల్డ్ లెస్సింగ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## మనోమిత్ర: యువతలో పెరుగుతున్న ఓటమి భయం?




యువత సానుకూల దృక్పధంతో ఆలోచిస్తే అన్నీ విజయాలేనని క్లినికల్ సైకాలజిస్ట్ అండ్ ఫిజియో లీగల్ ఎక్స్‌పర్ట్ డా. వృషాలి రెడ్డి అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "యువతలో పెరుగుతున్న ఓటమి భయం?" అనే అంశంపై మాట్లాడుతూ ప్రతికూలమైన ఆలోచనలుంటే మానసిక ఒత్తిడి పెరిగి భావోద్వేగాలకు లోనయి తీసుకునే నిర్ణయాలపై నియంత్రణ కోల్పోతామని పేర్కొన్నారు. నేటి యువత 22-25 సంవత్సరాల లోపలే చదువు, కెరీర్, సంబంధాల పరంగా పరిష్కారం అయిపోవాలని భావిస్తున్నారని, అయితే ఇవి సఫలం కానప్పుడు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. అందుకే జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను కాలమాన పరిస్థితులకు తగ్గట్టుగ మలచుకుంటూ ముందుకు వెళ్ళగలిగితే ఓటమి భయాలు సమసిపోతాయని, నేటి పోటీ ప్రపంచంలో యువత సరైన మార్గదర్శకత్వం లభించాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు మే 17

- ప్రపంచ టెలీకమ్యూనికేషన్ల దినోత్సవం
- ప్రపంచ రక్తపోటు దినం
- భారత రాజకీయ నాయకుడు హెచ్ ఆర్ భరద్వాజ్ జయంతి – 1937
- ప్రపంచ సమాచార సంఘం దినోత్సవం
- తెలుగు సినీ నటి చార్మి పుట్టినరోజు – 1987
- నార్వే జాతీయదినోత్సవం
- భారత క్రికెటర్ బిఎస్ చంద్రశేఖర్ పుట్టినరోజు - 1945

## రైతుమిత్ర: చెఱకు పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు



తెలంగాణలో ప్రస్తుతం నలభైవేల ఎకరాలలో చెఱకు సాగు వేస్తున్నారని నిజామాబాద్ రుద్రూర్ కు చెందిన ఎంటమాలజీ సైంటిస్ట్ ఎమ్. సాయిచరణ్ అన్నారు. రైతుమిత్ర కార్యక్రమంలో చెఱకు పంటలో తీసుకోవలసిన చర్యలు అనే అంశంపై మాట్లాడుతూ చెఱకు సాగు చేసే రైతులు కార్శీ పంటగా రెండు, మూడేళ్ళపాటు సాగు చేస్తారు కాబట్టి నాణ్యమైన విత్తనాన్ని సేకరించి సాగు చేయాలన్నారు. ముఖ్యంగా ఏడు లేదా ఎనిమిది నెలల వయసున్న మొక్కల నుంచి, అదేవిధంగా చీడపీడలు లేని పొలంలో నుంచి సేకరించిన విత్తనమయి ఉండాలన్నారు. పోషకాలతో నిండిన బరువైన ఒండ్రు, రేగడి నేలలు చెఱకు సాగుకు అనుకూలమని పేర్కొన్నారు. తేలికపాటి నేలల్లో సాగు చేయాలనుకుంటే ముందుగా పది టన్నుల పశువుల ఎరువును, వర్మీ కంపోస్ట్, కోళ్ళ పెంటను గాని వేసుకున్న తరువాతనే సాగుకు సమాయత్తమవాలని అన్నారు. అలాగే సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతు సోదరులను కోరారు.

"కారడవిలో ఒంటరిగా నడుస్తున్నప్పుడు మీకు కావలసింది బ్రతకాలనే ఆశ, మార్గనిర్దేశకం, సృజనాత్మకత" - తోబా బీటా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

మే 18th

Rythumithra

06:00PM – 07:00PM

మే 21st

MANO MITHRA

04:00PM – 05:00PM

మే 22nd

Aarogya Mithra

04:00PM – 05:00PM

మే 23rd

Vyavasayam

06:00PM – 07:00PM



"నిజం ఎప్పుడూ చెప్పబడినది, తెలిసినది కాదు. మాట్లాడటం, వ్రాయడం లేకపోతే, నిజమన్నదే ఉండదు" - సుసాన్ సోంటాగ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ప్రత్యేక ప్రసారాలు: నిపుణ

మే 19th Horticulture

04:00PM – 05:00PM

మే 20th Saagu Chattalu

04:00PM – 05:00PM

మే 18 నుంచి మే 24 వరకు VYAVASAYAM SPECIAL

05:00AM – 06:00AM

మే 18 నుంచి మే 24 వరకు OSMANIA UNIVERSITY

08:30AM – 10:00AM

మే 24th Spoorthy

11:00AM – 12:00PM

మే 18 నుంచి మే 24 వరకు

GS FOR ALL COMPETITIVE EXAMS

12:00PM – 01:00PM 03:00PM – 04:00PM

మే 18 నుంచి మే 24 వరకుCURRENT AFFAIRS

01:30PM – 02:00PM

## ప్రత్యేక ప్రసారాలు: విద్య

ప్రత్యేక కార్యక్రమాలు

మే 18 నుంచి మే 24 వరకు

TG TET 2026

08:00AM – 09:00AM 09:00AM – 10:00AM

మే 24th

AAROGYAMITHRA

11:00AM - 12:00PM

మే 24th

MANOMITHRA

12:00PM – 01:00PM

మే 18 నుంచి మే 24 వరకు

DR. BROAU

01:00PM – 02:00PM

మే 18 నుంచి మే 24 వరకు

CURRENT AFFAIRS

02:30PM – 03:00PM



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| మే 18 నుంచి మే 24 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | మే 18 నుంచి మే 24 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 06:00PM<br>08:00PM - 09:00PM |
| మే 18 నుంచి మే 24 వరకు<br>DR. BRAOU<br>02:00PM – 03:00PM | మే 18 నుంచి మే 24 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |
| మే 18 నుంచి మే 24 వరకు<br>TG TET 2026<br>07:00PM – 08:00PM<br>08:00PM – 09:00PM | మే 18th<br>Spoorthy<br>07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET